


మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd





కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 94 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 02 ఏప్రిల్ 2024


## కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

- పదేళ్లు సీఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా...
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు
- అప్పులకుప్పగా మార్చి అభివృద్ధి అంటే నమ్మాలా
- యాదాద్రి పవర్ ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలే పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్దాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎలాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమిషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో చేపట్టారు. వివరాలు 2లో

## కెసిఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

- ఇన్నాళ్లూ విమర్శలు చేస్తూ కాలయాపన చేశారు
- ముందే మేల్కొనివుంటే పంటలు కాపాడుకునే వారు
- నల్లగొండలో కెసిఆర్ పర్యటనల తరవాత ప్రజల్లో పునరాలోచన
- రేవంత్‌కు నల్లగొండ, ఖమ్మం నేతలతోనే ముప్ప
- పార్లమెంటరీ స్థాయి సమీక్షలో కెటిఆర్ విమర్శలు



**నల్లగొండ,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాళేశ్వరంపై అవాకులు చవాకులు పేలిన వారే..కెసిఆర్ రైతల బాట పట్టడంతో నీళ్లు విడుదల చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించిన కాళేశ్వరమే నీళ్లు అందిస్తున్నదని అర్థం అయ్యిందన్నారు. ఈ పని ముందే చేసివుంటే రైతుల పంటలు కాపాడుకునే వారిమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహంకారానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద వివరాలు 2లో

## వచ్చే పదేళ్లలో భారత్ ఆర్థికంగా స్వయం సంవృద్ధి కావాలి: మోడీ



**హైదరాబాద్,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంతర్జాతీయ పరిణామాలకు ప్రభావితం కాకుండా ఉండాలంటే రాబోయే ఐదేళ్లలో భారత్ ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ 90వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మోడీ.. జూన్ లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రతి ఒక్కరికీ కావాల్సినంత స్వయంసమృద్ధి సామర్థ్యాన్ని పెంచాలి.ఇప్పటికే భారత బ్యాంకింగ్ రంగం లాభదాయకంగా మారింది. గడిచిన పదేళ్ల కాలంలో ప్రభుత్వం, ఆర్బీఐ సంయుక్త చర్యలతో క్రెడిట్ వృద్ధి కొనసాగుతోంది. 2018లో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిరర్థక ఆస్తులు 11.25 శాతం నుంచి 2023, సెప్టెంబర్ నాటికి 3 శాతానికి తగ్గింది. ప్రస్తుతం బ్యాంకుల్లో, క్రెడిట్ వృద్ధి 15 శాతంగా ఉంది. ఈ విజయాలన్నింటిలో ఆర్బీఐ కీలక పాత్ర పోషించిందని మోడీ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు భారీ ఊరట..

- ఎన్నికల ముందు చర్యలు తీసుకోలేం..
- ఐటీ శాఖ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీకి ఆదాయ పన్ను శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సార్వత్రిక ఎన్నికల ముందు పన్ను నోటీసులపై కాంగ్రెస్ పై ఎటువంటి చర్యలకు పాల్పడమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణను కూడా జులై కు వాయిదా వేయమని ఐటీ శాఖ కోర్టును కోరింది. ఐటీ శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. దాదాపు రూ.3,500 కోట్లకు పన్ను డిమాండ్ నోటిసులకు సంబంధించి ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి బలవంతపు చర్యలకు పాల్పడమని సుప్రీంకోర్టుకు ఐటీ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఈ నోటిసులపై కాంగ్రెస్ పార్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. దాన్ని జులై 24వ తేదీకి వాయిదా వేసింది.పన్ను డిమాండ్ల నోటీసులకు గాను కాంగ్రెస్ పార్టీ పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఐటీ విభాగం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఎన్నికలు ముగిసే వరకు కాంగ్రెస్ పార్టీపై బలవంతపు చర్యలకు దిగబోం అని కోర్టులో తుషార్ మెహతా తెలిపారు. అయితే ఈ కేసులో తమకు ఎటువంటి ముందస్తు ఉత్తర్వులు జారీ చేయకుండానే నోటీసులు ఇచ్చారని కాంగ్రెస్ తరఫు నేత వివేక్ తంఖా ఆరోపించారు.2017-2018 నుంచి 2020-2021 అసెస్ మెంట్ సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీతో కలిపి మొత్తం రూ.1,823 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు పంపింది. దీంతో పాటుగా ఆదివారం రూ.1,744 కోట్లు కట్టాలని కాంగ్రెస్ పార్టీకి ఐటీ శాఖ మరో నోటీసును పంపింది.

## మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు

- అందుకే రామజపం చేస్తున్న బిజెపి
- కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు



**సిద్దిపేట,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాముడు అందరివాడన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనపు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు వివరాలు 2లో

## నిరుద్యోగులను ఏప్రిల్ ఫూల్స్ చేయొద్దు

### - ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను ఏప్రిల్ ఫూల్స్ చేయొద్దని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ గ్యారంటీల్లో భాగం గా రాష్ట్రంలో నేడు లక్షలాదిమంది నిరుద్యోగులు గ్రూప్-2 నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వారి ఆశలు అడియాసలు కాకుండా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను ప్రవీణ్ కుమార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ జాబ్ క్యాలెండర్‌లో తేదీలతో సహా ప్రకటించిన విషయం విదితమే.



# మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా

### సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుతో ఈసీ నిర్ణయం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ సోమవారం ఆదేశించింది. కాగా మార్చి 28న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మంగళవారం కౌంటింగ్ జరగాల్సి ఉండగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జూన్ 2న కౌంటింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. కాగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేసి కల్వకుర్తి అసెంబ్లీ బరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఖాళీ ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ బరిలో నిలిచారు. మంగళవారం(ఏప్రిల్ 2) తాడో పేడో తేల్చుకుందాం అని ఎదురుచూసిన ఇరు అభ్యర్థులకు నిరాశ మిగిలింది. విజయం ఎవరిది అని తేలాలంటే మరో రెండు నెలలు ఆగాల్సిందే.

# ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

### - రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4 గా ఉన్న మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే భవ్య సిమెంట్ ఓనర్ ఆనంద్ ప్రసాద్ నుంచి రూ. 70 లక్షలు సీజ్ చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారు. అటు దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ. కోటి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇక మునుగోడు బై పోల్ సమయంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అనుచరుల వద్ద రూ. 3.50 కోట్లు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారు. ప్రణీత్‌రావు సమాచారం ఇవ్వడంతోనే నగదు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. కాంగ్రెస్ (అనీనిణసıబబ) కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్టాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# అతి తక్కువ సమయంలో కూలిపోతున్న బీఆర్ఎస్

### బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అతి తక్కువ సమయంలోనే బీఆర్ఎస్ పార్టీ కూలి కనుమరుగు కాబోతోందని బీజేపీ రాష్ట్ర, అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉండి రూ.లక్షల కోట్లు దోచుకున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల్లో ఓడినా.. కేటీఆర్ తానే సీఎం అయినట్లుగా అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి, మూడోసారి కూడా గెలిచి సీఎం అవుదామని అనుకున్న కేటీఆర్ కలలు.. కల్లలుగానే మిగిలాయని అన్నారు. కేవలం ఆ విషయంలోనే ఆయన బాధపడుతున్నారని, రాష్ట్రంలో సాగునీరు లేక పంటలు ఎండినందుకు కాదని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ వల్లే రాష్ట్రం రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందంటూ కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు.



# కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

# కెసిఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

(మొదటి పేజీ తరువాయి)

నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతలు ఎదురు చూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు. పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నిన్నటి పర్యటన వీడియోలు చూస్తే నల్గొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో తెలియడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల నిజం ముందు వంద రోజుల అబద్ధాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోసపోయినోళ్లు బీఆర్ఎస్ ఓటేయాలని.. రుణమాఫీ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కరెంటు, నీళ్లు ఇవ్వక పోయినా, పంటలు ఎండినా కాంగ్రెస్‌కే ఓటు వేస్తే ఐదేళ్లు తప్పించుకుంటారన్నారు.

తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి మనం తీసుకెళ్లలేకపోయాం. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ తెలిపారు. తుంగతుర్తి, సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన సందర్భంగా జనంలో ఆ ఎమోషన్ చూస్తుంటే.. అసలు నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందనేది అర్థం కాలేదు. ఓటమి గల కారణాలపై ఈ వంద పది రోజుల్లో వేల మందితో కూర్చొని మాట్లాడుకున్నాం. ఏం జరిగిందని విశ్లేషించుకున్నాం. నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ సభలకు హాజరైనప్పుడు.. ఆ జనాన్ని చూసి బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మాం. ర్యాలీలు, సభలకు వచ్చిన జనాలను, వారి ఉత్తేజాన్ని చూసిన తర్వాత నల్లగొండలో 12 లో 8 సీట్లు గెలుస్తామన్న విశ్వాసంతో ఉన్నాం. కానీ ఫలితాలు దానికి భిన్నంగా వచ్చాయన్నారు. మన మిత్రుడు భూక్యా జాన్సన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత దాదాపు 45 నియోజకవర్గాల్లో ఓయూకు చెందిన 20 మంది విద్యార్థులతో సర్వే చేయించారు. ఆ సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. మనం తప్పకుండా పార్టీ కుటుంబ సభ్యులుగా కేసీఆర్ బిడ్డలుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మొన్న జరిగిన పొరపాట్లు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకూడదు. పని చేసుకుంటూ వెళ్లిపోయాం.. కానీ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లలేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పాలనలో ఒక లక్షా 60 వేల 283 మంది పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఈ దేశంలో ఈ పదేండ్లలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. అంటే దేశంలోనే అత్యధికంగా ఉద్యోగాల భర్తీ చేసి కూడా వాళ్ల మనసు గెలుచుకోవడంలో విఫలమయ్యాం. కేసీఆర్ పాలనలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ రెడ్డి ఊదరగొడుతూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. పరీక్ష పెట్టలేదు. ఈ అబద్దాలను ప్రజలకు, యువతకు వివరించాలి. మనం ఉద్యోగాలిచ్చి కూడా చెప్పుకోలేకపోయాం. అయితే లంబాడీ తండాల్లోని కొంతమంది నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు రాలేదు చెప్పారు. పెన్షన్లకు ఆశపడి ఓటు వేయకండి.. తమకు ఉద్యోగాలు వస్తే తామే అంతకు ఎక్కువ ఇస్తామని చెప్పి వృద్ధుల కాళ్లు మొక్కి నిరుద్యోగులు ఓట్లు వేయించారు. మరి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడంలో విఫలమయ్యాం. ఇక గృహలక్ష్మి అనే పథకం ఎన్నికలకు ఏడాది ముందే అమలు చేసి ఉంటే.. ఓట్లు పడేవి అని విద్యార్థులు పేర్కొన్నట్లు సర్వేలో తేలినట్లు కేటీఆర్ చెప్పారు. ॰ూష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం జీతం పెంచిన నాయకుడు కేసీఆర్. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు ఇచ్చాం. కానీ ఉద్యోగులకు దూరమయ్యాం. ఒకటో తేదీన జీతం రాలేదని చెప్పి ఓట్లు వేయలేదు. కరోనాతో పాటు ఇతర సమస్యల వల్ల ఆర్థికంగా వెనుకబడ్డామని చెప్పడంలో విఫలమయ్యాం. రైతులకు కూడా దూరమయ్యాం. అలా ఏదో ఒక కారణంతో ఆయా వర్గాల ఓటర్లకు దూరమయ్యామని కేటీఆర్ తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టాం. ఫ్లోరోసిస్ కాంగ్రెస్ ద్రోహమేనని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. నల్లగొండ జిల్లాకు పదేండ్లలో మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చామని చెప్పడంలో విఫలమయ్యాం. ఫెయిలైంది మన నాయకుడు కాదు.. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. మనమేమో ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. ప్రజలేమో అబద్దాలకు మోసపోయారు. పదేండ్ల నిజం ముందు ఈ వంద రోజుల అబద్ధం ప్రజలకు ఇవాళ కనబడుతుంది. ఏ ఊరికి మన నాయకులు పోయినా ఇట్ల అయితదని అనుకోలేదు. ఇంత మోసం జరుగుతుది అనుకోలేదని. ఇవాళ ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ సార్ మళ్లీ నువ్వ రావాలి. నువ్వున్నప్పుడే మంచిగ బతికినం అని ఓ రైతు కన్నీరు పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైంది.. మనకు అర్థం కావాలి. మనం గట్టిగా పని చేస్తే ఫలితం వస్తుంది. 2018లో జిల్లా మొత్తంలో 12కి 11 గెలిచాం. నల్లగొండ పార్లమెంట్‌లో 6 గెలిచాం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో ఓడిపోయాం. ఇప్పుడు 11 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు ఎంపీ నియోజకవర్గాల్లో ఎందుకు ఓడదో ఆలోచించి పని చేయండి. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలను సునిశితంగా గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కడియంకు గట్టి బుద్ధి చెప్పాలి

### - ఎన్నో విధాలుగగా ఆదుకున్న పార్టీకి ద్రోహం చేసి వెళ్లాడు - దొంగ అన్న రేవంత్‌తోనే కండువా కప్పించుకోవడం సిగ్గుచేటు - వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో హరీష్ రావు విమర్శలు

**వరంగల్,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు. పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైరాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం




చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు పట్టుమని పది మంది లేరు. జయశంకర్ సార్ దీవెనతో ఉద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. చరిత్ర చూస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఏ రాష్ట్రంలో కూడా ఐదేండ్లు కంటే ఎక్కువ లేదు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదేండ్లు మాత్రమే ఉంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు. రాష్ట్రంలోని బీజేపీ నేతలకు హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ మాట వింటే జోడి.. వినకపోతే తెల్లారి ఈడీ.. ఇది ఇవాళ ఈ దేశంలో రాజకీయ పరిస్థితి. విదేశాల్లో నల్లధనం తెస్తామని, ఒక్కోక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ పదేండ్లలో ఒక కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యో గులను మోసం చేశారు. నల్లచట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకుంది బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచారు. బీజేపీ పాలనలో ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగింది. బీజేపీ పాలనలో సీబీఐ, ఈడీ కేసులు మాత్రం పెరిగాయని హరీశ్‌రావు మండిపడ్డారు.బీజేపోళ్లు ఏమన్న అంటే రామాలయం అంటారు. రాముడిని అందరం మొక్కుతాం. మనం కూడా హనుమాన్ చాలీసా చదువుతాం. బీజేపోళ్లకు వస్తదో.. రాదో తెల్వదు కానీ.. తాను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదువుతాను. హనుమాన్ చాలీసా చదవనిదే, పూజ చేయనిదే బయటకు వెళ్లం. దేవుడు అందరివాడు. బీజేపోళ్లకు మాత్రమే దేవుడు అన్నారని అనుకుంటారు. అద్భుతమైన యాదాద్రి కట్టారు కేసీఆర్. మనం కూడా అక్షింతలు పంచినట్టు.. ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకోలేదు. బీజేపీ నాయకులు చేసింది ఏం లేదు కాబట్టి మతం పేరిట రాజకీయాలను చేస్తున్నారు. జాతీయ పార్టీలకు గులాం గిరి చేసేవాళ్లు కావాల్నా.. తెలంగాణ గళం వినిపించే వాళ్లు కావాల్నా ఆలోచించాలి అని వరంగల్ ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

# వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### - గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ పి ప్రావిణ్య

**వరంగల్, 1 ఏప్రిల్ ప్రతినిధి(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉందని, దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండి ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉన్నది, కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించి ప్రాణ నష్టం లేకుండా చూడాలని తెలిపినారు. జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా ఎక్కువ వేడి గాలులు వీచడం వలన పెరుగుతున్నదని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, ఎవరైనా సరే వడదెబ్బకు గురి అయినప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం,



శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రము గాడ పసుపు రంగులో ఉండి మంట రావడం ,పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి. వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి ,శరీరాన్ని చల్లని నీటిలో తడిపిన గుడ్డతో తూవాళ్ళని సూచించారు. అదేవిధంగా ఎండ దెబ్బ తలిగిన వారికి ఉప్పుతో కలిపిన మజ్జిగ, చల్ల కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు ,ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించి సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపినారు. వడదెబ్బ తలగకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదని, పిల్లలు ఆటలు ఆడరాదని, తప్పని పరిస్థితిలో బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగు గాని, టోపీ గాని ,తెల్ల రోమాలు గాని తప్పక ధరించాలని కోరినారు. నీరు ఇతర ద్రవపదార్థాలను ఎక్కువ తీసుకోవాలని తెలిపినారు. మత్తు పానీయాలు తీసుకోరాదని ముఖ్యంగా పిల్లలు, వృద్దులు అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రము, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామపంచాయతీలో, ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు. అవసరం ఉన్నవారు ఉపయోగించుకొని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు . వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు చేయించుకోవాలని, వడదెబ్బ కొరకు జిల్లావ్యాప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ,118 ఆరోగ్య ఉప కేంద్రాలలో ,రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఏపీడమిక్ సెల్ రెస్పాండ్ టీం క్రాంతి కుమార్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలి

**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలు, జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నిర్వహణపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సక్రమంగా జరుగుతుందా, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నాయా, సమస్యలకు ఎలాంటి ఏర్పాట్లు, ఇబ్బందులు లేకుండా ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు,



తాగునీటి సమస్యలపై ప్రజల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, అధికారుల పర్యవేక్షణ, తదితర వివరాలపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ వేసవిలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్యల పై అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడగాడ్పుల భారీనా పడకుండా ఉండేందుకు షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ ప్రవీన్ చంద్ర, ఈఈ కె. రాజయ్య, శ్రీనివాస్, శ్రీనివాసరావు, డీఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే.. రైతంగానికి దగా..!

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ హయాంలోనే.. రైతంగానికి అన్ని విధాల దగా జరిగిందని, బట్ట కాల్చి మీదేసే చందనంగా ఇప్పుడు మీ తీరు ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హనుమకొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..కేసీఆర్ కుంభకర్ణ మాదిరిగా నిద్ర లేచిండు...ప్రజలను మోసం చేయడానికే నిన్న దేవరుప్పుల కి వచ్చాడని, రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేశారని ఆరోపించారు. కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచిండు...ప్రజలను మోసం చేయడానికే నిన్న దేవరుప్పుల కి వచ్చాడు. గత 6 నెలల నుంచి కుంభకరుని లాగా ఫామ్ హౌస్ లో నిద్రపోయి తనకు లభించిన అత్యుత్త రాజ్యాంగ పదవిని అవమానించి ఫామోస్ కే పరిమితమై పరిపాలన మరిచిన వ్యక్తి మీరు కదా.. ప్రశ్నించారు. పంటలు ఎండటానికి కారణం మీ పాపాలు కదా... ముందు చూపు లేకుండా కనీసం పరిజ్ఞానం లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలకు మీరు కదా కారకులు.., సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతులు రైతుల సమస్యలు మరియు రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించార..? గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మీ పాలనపై, మీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకి ప్రజాస్వామ్య భద్రంగా తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీడుస్తానని పేర్కొనడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78% పంటలు 22% మాత్రమే కాల్వ, ప్రాజెక్టుల ద్వారా పంటలు పండిస్తారు. మీ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను పార్టీ మారడం దొర అహంకారంతో గుంట నక్కలు చిత్రీకరించడం నీ అవివేకానికి నిదర్శనం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా విమర్శించడం సమంజస మేనా...? నేషనల్ క్రైమ్ రికార్డ్ ప్రకారం 2014 నుంచి 2022 వరకు 6,130 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపాడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని మీ పార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాలను మాట్లాడడం సరియైన నీ విజ్ఞతకు వదిలేస్తున్నాము. కెసిఆర్ నీకు మతిభ్రమించి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద, మా నాయకుల మీద నిందలు వేస్తున్నావు.. ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, మీకు రాబోయే రోజుల్లో వారు బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డాక్టర్ కడియం కావ్య ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సమావేశంలో వెంట డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి



వెంకట నరసింహారెడ్డి, బొంపెల్లి దేవేందర్ రావు, ఎల్డిఎం కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యానారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, హాసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, టీపీసిసి మాజీ జనరల్ సెక్రటరీ మర్నేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కందుకూరి పూర్ణచందర్, కృష్ణరెడ్డి, రతన్ రావు, పోలపల్లి బుచ్చిరెడ్డి, కీమా నాయక్, తో పాటు వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# డిసిసి స్పోక్స్ పర్సన్ తక్కలపల్లి రవీందర్ రావును సన్మానించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ

**నర్సంపేట, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా పిసిసి ద్వారా నియామకయమైన తక్కలపల్లి రవీందర్ రావు ను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు రాజేందర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తక్కలపల్లి రవీందర్రావు గత 25 సంవత్సరాలు క్రితం దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పిఎసిఎస్ చైర్మన్గా ఖానాపురం ఎంపీపీగా కొనసాగి గౌరవ మాధవ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం కన్వీనర్ గా కొనసాగుతూ వారి యొక్క పనితీరుకు పార్టీ విధేయతకు ప్రభుత్వం ఉన్నా లేకున్నా గౌరవ మాధవ రెడ్డి అనుచరుడుగా కొనసాగుతున్న క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచనల మేరకు పిసిసి ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడడం విధేయతకు మాధవ రెడ్డి ఇచ్చే గుర్తింపు అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను రవీందర్రావు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని అన్నారు. నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, దూడల సాంబయ్య మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మసూద్ నర్సంపేట నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా మాది వార్డ్ మెంబర్ గాజుల రమేష్ పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్ గౌడ్ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, లక్కాసు రమేష్, దండెం రతన్ కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, గోపు మహేందర్ రెడ్డి, ఎరుకల రమేష్, ఎండి అయూబ్ ఖాన్, కుమార్, దేశి సాయి పటేల్, కుసుమ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి సుమారు 300 మంది కాంగ్రెస్‌లో చేరిక



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కార్పొరేటర్ అరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్ ఆధ్వర్యంలో 1వ డివిజన్ పరిధిలో ముచర్ల, పలివెల్పుల గ్రామాల నుంచి బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 300 మందిని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, కందుకూరి పూర్ణచందర్, గడ్డం శివరాం ప్రసాద్, ముచ్చర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ చిర్ర రాము గౌడ్, చిర్ర సంపత్,తిరుపతి రెడ్డి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రత్యేక అధికారిగా పెద్ది ఆంజనేయులు



**పరకాల, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని మల్లక్క పేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా పెద్ది ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలోని మల్లక్క పేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గా నియమించబడిన విన్సెంట్ బాబు బదిలీపై వెళ్లగా.., మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పెద్ది ఆంజనేయులును పదవి బాధ్యతలు చేపట్టారు. పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సాధ్యమైనంత వరకు కృషి చేస్తానని, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఓ శైలజ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడియో ఆవిష్కరణలో నల్గొండ గద్దర్ మచ్చలేని చంద్రుడు మన నీలం మధు ముదిరాజ్

**నర్సాపూర్, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి పేద బిడ్డల అభ్యున్నతి కోసం ఎన్నో సేవలు అందించిన మహానుభావుడు రాజకీయాలో లేకముందు ఒక వార్డు మెంబర్ నుండి సర్పంచ్ గా ఎదిగి పటాన్చెరు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి నేనున్నానంటూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ నుండి నీలం మధు ముదిరాజ్ నిలబడడం గొప్ప విశేషం అని ప్రముఖ సింగర్ నల్గొండ గద్దర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం నీలం మధు ముదిరాజ్ పై నల్గొండ గద్దర్ రాసిన పాటకు సంబంధించిన సీడీ ని హైదరాబాదులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్గొండ గద్దర్ మాట్లాడుతూ బడుగు జీవుల అభ్యున్నతి కోసం పార్లమెంటులో గల మెత్తగా అంటే మన బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజును పార్లమెంటుకు పంపాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. గత కొన్ని ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీద ప్రజలకు అండగా నిలబడుతున్న నీలం మధు లాంటి నాయకుడు పార్లమెంటుకు వెళ్తే ప్రజల తరఫున గొంతెత్తి మన హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి మన ఇంటి బిడ్డ నీలం మద్దు ముదిరాజ్‌కి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## వరద కాలువ నుంచి దిగువకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రామడుగు మండలం షానగర్ వరద కాలువ నుండి అధికారులతో కలిసి గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం దీనితో పంట చేతికొచ్చి చివరి దశలో ఉన్న రామడుగు, గంగాధర, బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల రైతాంగం సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే సత్యంకి పాలాభిషేకం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన శాంతినికేతన్ పాఠశాల విద్యార్థి



**టేకుమట్ల, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 20,2024 న దేశవ్యాప్తంగా నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలు నేడు విడుదలవగ ఈ ప్రవేశపరీక్ష ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ పాఠశాల విద్యార్థి జొన్నల. వ్యోం జవహర్ నవోదయ పాఠశాలలో సీటు సాధించినట్లు శాంతినికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరీష్ కుమార్ తెలిపారు. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మా పాఠశాల నుండి మా విద్యార్థులు ఐదుసార్లు సీట్లు సాధించినందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## నవోదయ, సైనిక పాఠశాల ప్రవేశ ఫలితాలలో వివేకానంద విజయ దుందుభి




**గంగాధర, ఏప్రిల్ 1(పిసి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో వివేకానంద స్కూల్‌లో ఈ రోజు విడుదలైన నవోదయ ప్రవేశ ఫలితాలలో అద్వైత్ 10 మల్లయ్య, మొన్న విడుదలైన సైనిక పాఠశాల ప్రవేశ ఫలితాలలో) రిషేందర్, అభిషేక్, జశ్వంత్, సాహిత్ 6. వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. అలాగే సైనిక కళాశాలకు హేమంత్ అర్హ్యత సాధించడం మరో విజయం ఇట్టి విద్యార్థులను చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం గారు అభినందిస్తూ ఇన్ని సీట్లు ఒకే పాఠశాల నుండి రావడం మేనేజ్మెంట్ యొక్క కృషి అని అభినందించారు.ఇట్టి విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి అభినందించారు. డైరెక్టర్ అనంతరెడ్డి ప్రదానోపాధ్యా యులు నర్సింగారావు, ఉపారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు...!

### - గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్

**గూడూరు, ఏప్రిల్ 01(పిసిడబ్లూ న్యూస్):** గూడూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులుగా పని చేసి పదవీ విరమణ చేసిన క్షిర భిక్షపతి ని మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ఘనంగా సన్మానం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పకుండా ఉంటుందని కానీ ఆ పదవిలో ఉన్నప్పుడు వారు చేసిన సేవ మాత్రమే కలకాలం ప్రజలకు గుర్తు ఉంటుందని అన్నారు భిక్షపతి గూడూర్ మండలానికి విద్యశాఖాధికారిగా ఉన్నపుడు పేద విద్యార్థులకు విద్యను అందించడంలో ముందు వరుసలో ఉన్నారని అలాగే ఇప్పుడు నోడల్ అధికారిగా కూడా తన సేవలను అందించారని తాను చదువుకున్న పాఠశాలలోనే పదవీ విరమణ పొందడం అనేది చాలా అదృష్టం అనీ అతి కొద్దీ మందికి మాత్రమే ఈ అవకాశం కలుగుతుందని అన్నారు వారు చేసిన పలు సేవలను కొనియాడారు వారి శేష జీవితం ఆరోగ్యం గా ఉండాలని ఈ సందర్భంగా అయన కోరారు. ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా కోశాధికారి సమ్మెట వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు బాణోత్ బాలాజీ నాయక్ తోడేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న నాయకులు

### - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి



**నర్సాపూర్, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గమైన కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో నల్ల పోచమ్మ జాతర లో పాల్గొన్న నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మరియు మెదక్ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్ నర్సాపూర్ మండల్ పార్టీ అధ్యక్షులు శేఖర్ మన్సూర్ నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ బాల్ రెడ్డి జెడ్పీటిసి బాబ్యానాయక్ శివంపేట్ ఎంపీపీ హరికృష్ణ టిఆర్ఎస్ నాయకులు మురళి జ్ఞానేశ్వర్ ఫైజాన్ స్థానిక ప్రజలు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వి ప్రభాకర్ చారి డైరెక్టర్ ఆర్ మహేందర్ నాయక్ డైరెక్టర్ తల్లా శ్రీకాంత్ రెడ్డి డైరెక్టర్ నారాయణరెడ్డి డోనర్ సెల్ల పర్వతాలు డైరెక్టర్ కె లక్ష్మీనారాయణ గౌడ్ డైరెక్టర్ అనుమొల రాములు డైరెక్టర్ తలారి బిక్షపతి డైరెక్టర్ శివప్ప పూజారి జూనియర్ అకౌంట్ వెంకట్ డైరెక్టర్ జాతర మహోత్సవానికి సహకరించిన ఆలయ కమిటీ సిబ్బందికి మా పేపర్ తరపు నుండి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులపై నిరంకుశ వైఖరి నిరసిస్తూ నేడు కరీంనగర్‌లో నిరసన



**గంగాధర,ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు గంగాధర మండల ఎమ్మార్వో గారికి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్,మండల అధ్యక్షులు కోల అశోక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, ఇనుకొండ నరసింహారెడ్డి పెంచాల రాములు, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్, రేండ్ల శ్రీనివాస్, మండల నాయకులు తాళ్ల రాజశేఖర్ దయ్యాల ప్రణయ్, మోర్చా నాయకులు కుమార్, బీజేవైఎం నాయకులు అనిల్ , కిసాన్ మోర్చా నాయకులు కట్ల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కవంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కార్యక్రమంలో తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం, ఏప్రిల్ 1 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం 3 టౌన్ పరిధిలోని బోస్ సెంటర్ గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జిల్లా బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాల్గొని మాట్లాడారు . బీసీలకు ఏం చేయాలని ఆలోచన నరేంద్ర మోడీకి ఉందని ఆయన కూడా ఒక బీసీ సామాజిక వర్గం నుంచి వచ్చారని , వరల్డ్ లో నెంబర్ వన్ లీడర్ గా మోడీ ఉన్నారని . భారతీయ జనతా పార్టీ 400 స్థానాలలో కైవసం చేసుకోబోయే వాటిలలో ఖమ్మం ఒకటి ఉండాలని ఆకాంక్షించారు . నేను గెలిస్తే మీరు గెలిచినట్లే . ఎవరు ఎక్కువ తక్కువనే కాదు అందరూ సమానులే . తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ లను ముఖ్యమంత్రి చేస్తా అని ముందుగా ప్రకటించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ . మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని వారి అవసరాలు తీర్చడంలో ముందుఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నరసయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆర్.వి.ఎస్ యాదవ్ , జ్వాల నరసింహ రావు , అంకతి పాపారావు , శాసనాల సాయిరాం , రుద్రగాని మాధవ్ , కొమ్మ మాధవ్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కళాకారునికి ఘన నివాళి

### - నివాళి అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

### - ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం

**మరిపెడ, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లోని గుండెపుడి గ్రామంలో బింగి దేవయ్య అనే కళాకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆరోగ్య సమస్యల రిత్యా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మృతుడి నివాసానికి వచ్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగి దేవయ్య మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు గాయకుడు కళాకారుడు పార్టీకి బలంగా పనిచేసిన వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు అలాంటి వ్యక్తులు గ్రామాలలో అరుదుగా ఉంటారు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో అంతా ప్రజలు మారిపోయి సిటీ కల్చర్ కి అలవాటు పడుతున్నారు కానీ ఆయన మాత్రం తెల్లచొక్కా పంచకట్టులో ఒక పెద్ద మనిషి లాగా మనకు తెలియని విషయాలు కూడా తెలియజేస్తూ రజకారులను ఎలా ఎదిరించాము ఎలా తెలంగాణ సాధించుకున్నాము ఇలాంటి విషయాలు చెప్పేవారు అలాంటి మనకు తెలియని విషయాలు కూడా ఓపికగా చెప్పేవారు ఈ రోజుల్లో చాలా తక్కువగానే ఉన్నారు కానీ బింగి దేవయ్య మాత్రం అచ్చమైన పల్లెటూరు వ్యక్తి లాగా ఉంటారు ఆయన భాష కానీ యాసకాని కట్టు కానీ బొట్టు కానీ ప్రతి ఒక్కటి అన్ని కలగలిపిన ఒక పెద్ద మనిషి లాగ ఉంటారు పాత విషయాలన్నీ ప్రజలకు తెలియజేస్తూ ఒక కళాకారుడి లా ఉంటాడు ఇలాంటి వ్యక్తులు మళ్లీ అరుదుగా పుడతారు అని బాధను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి గ్రామ ఎంపీటీసీ పులుసు మరిపెడ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి రఘు బోడ పట్ల సుధాకర్ గుంట్ల పాపి రెడ్డి ఉప్పి రెడ్డి కోట వెంకటరెడ్డి సోమగాని శ్రీను పసునూటి మల్లరెడ్డి ఉప్పలయ్య గడ్డం వెంకన్న తదితరులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## సిపియం అధ్వర్యంలో ఘనంగా మంగపతిరావు 23వ వర్ధంతి



**గార్ల, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉన్నత వర్గంలో పుట్టిన మంగపతిరావు బడుగు, బలహీన వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మొదటి తరం కమ్యూనిస్టు నాయకులైన మంగపతిరావు ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి నాయక్ లు అన్నారు.స్దానిక సి.పి.ఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు 23వ,వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి అంబటి వీరాస్వామి పూల మాలలు వేయగా,అలవాల సత్యవతి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ నిరు పేదలకు విద్యను అందించేందుకు మంగపతిరావు స్వచ్ఛందంగా వసతి గృహాన్ని ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారని, ఎడ్ల బండ్ల సంఘాన్ని,హమాలీ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచారని చెప్పారు.నాడు మండలంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని చెప్పారు. నేడు కేంద్రం లో బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి పెను ప్రమాదంగా మారాయని,త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ ని ఓడించడం ద్వారా నే దేశాన్ని మతోన్మాద విధానాల నుండి రక్షించడానికి అవకాశం ఉందని తెలిపారు.కేంద్రం లో మూడవ సారి అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపి మాటలు దేశ ప్రజలు నమ్మే స్థితిలో లేరని పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కి తగిన గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ దిశగా అవగాహన కల్పిస్తూ పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి,సి హెచ్. ఎల్లయ్య,టి.రమా,జి.వీరభద్రం, ఎ.రామకృష్ణ,కె.మహేశ్వరావు, మల్లయ్య,సర్వర్, ప్రవీణ్, ఇస్తారి,మౌలానా, జడ శ్రీను, వి.కొండయ్య, బి.రాజేష్, బి.శివకృష్ణ, సర్వయ్య, రామకృష్ణ,ఎస్.నాగరాజు, కె.సుజాత, నాగమణి,కె.కళ్యాణి తదితరులున్నారు.

## మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులకు వినతి



**ఖమ్మం, ఏప్రిల్ 1 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి ):**ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరా లో గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న తాగునీరు దొరకక తీవ్ర అవస్థలు పడుతున్న పేదరికం సమస్యలు తెలుసుకుని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా తాగునీరు సరఫరా లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంచినీరు సరఫరా ఉదయం వస్తుందో మధ్యాహ్నం వస్తుందో రాస్తున్నదో తెలియక కళ్ళు కాయలు కాస్తున్నాయని ఎదురుచూసిన రోజు మంచి నీరు రాదని సమయపాల లేకుండా రాత్రి 11 గంటలకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని నిద్రించే సమయంలో నీటి సరఫరా చేయుట వలన మహి ళలు అనేక ఇబ్బంది గురుగుచున్నారని తక్షణమే మంచినీటి సరఫరాని సకాలంలో విడుదల చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులు డిమాండ్ డిమాండ్ చేయటం జరిగినది మంచినీటి సరఫరా లో పాలకులు అధికారులు విఫలం చెందాలని మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగినది. ఈ వినతి పత్రము కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేల్పుల సుధాకర్ , బీసీ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి మధుసూదన్ రావు , అధికార ప్రతి ధనియాకుల వెంకన్న నారాయణ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్ , దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేల నాగరాజు , టూ టౌన్ ఉపాధ్యక్షులు రవి గౌడు , శ్రీ వెంకట టూ టౌన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , కొప్పుల లక్ష్మీనరసింహం తదితరులు డిప్యూటీ కమిషన్ సంపత్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.

## మీడియా విలువలు కాపాడాలి: గాడిపెల్లి యాదగిరి

### - జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-చెలమల్ల కిరణ్





**మరిపెడ,ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మీడియా జర్నలిస్టులు జర్నలిజం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందిం చుకుంటూ, మీడియా విలువలను కాపాడడానికి కృషి చేయాలని డోర్నకల్ నియోజకవర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి యాదగిరి,చిమ్ముల సాయిరెడ్డి వ్యవహరించారు.ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నిక కాబడిన అధ్యక్షులు చెలమల్ల కిరణ్ మాట్లాడుతూ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కాగా ఈ ఎన్నికల్లో ,ప్రధాన కార్యదర్శి గా గండి విష్ణు, సహాయ కార్యదర్శులుగా చిమ్ముల సాయిరెడ్డి,దొంతు సృజన్, ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రకాష్ కోశాధికారి గా సుధాకర్ మరియు ఈ.సీ మెంబర్లుగా వీరాంజీ , జె.వెంకటేశ్వర్లు, పత్తి ప్రభాకర్,వెంకటనారాయణ ,సంజీవ ,నవీన్, నగేష్,కోల యాకయ్య,అనీల్,మహెందర్,సర్వేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,సతీష్, సురేందర్, రమేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీ సాధిస్తాం: అంతిరెడ్డి అనిల్ రెడ్డి




**నర్సాపూర్, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భారీ మెజారిటీ సాధించేలా పనిచేస్తామని బొల్లారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పటాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని బొల్లారంకు చేరుకున్న నీలం మధు అనిల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని విజయాన్ని అందుకునేందుకు కృషి చేస్తామని నీలం మదుకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి



ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొద లైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తానాబాద్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఓలు, ఏపీవోలకు పార్లమెంట్ ఎన్నికల మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే లోక్‌సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో పాల్గొని పోలింగ్ సిబ్బంది కీలక పాత్రను నొక్కి చెప్పారు. ఫ్రంట్ లైన్ అధికారులైన పీవోలు మరియు ఏపీఓలను లక్ష్యంగా చేసుకున్న ఎన్నికల మొదటి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను అత్యంత అప్రమత్తంగా, సంసిద్ధతతో నిర్వహించాలని ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రతను కాపాడుకోవడానికి పోలింగ్ సిబ్బంది తమ పాత్రలు మరియు బాధ్యతలపై బాగా ప్రావీణ్యం కలిగి ఉండాలని



సూచించారు. ఈ ఫ్రంట్‌లైన్ అధికారులు పోలింగ్ స్టేషన్‌లను నిర్వహించడంలో, ఓటరు సౌకర్యాన్ని కల్పించడంలో మరియు ఓటింగ్ ప్రక్రియలో క్రమాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారని నొక్కి చెప్పారు.శిక్షణ సమయంలో, పోస్టల్ బ్యాలెట్లు మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ( ఈవీఎం) గురించి పిఓ మరియు ఏపీఓలకు వివరణాత్మక సూచనలను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అందించారు.శిక్షణా సెషన్‌లలో ఎన్నికల నిర్వహణలోని వివిధ అంశాలను కవర్ చేస్తూ ఇన్ఫర్మేటివ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోస్టల్ ఓటింగ్‌లోని చిక్కుల నుంచి ఈవీఎంల సాంకేతికత వరకు పోలింగ్ సిబ్బందికి సమగ్ర మార్గనిర్దేశం చేశారు.రాము, పీఓలు, ఏపీఓలు, ఇతర అనుభవజ్ఞులైన ఎన్నికల నిపుణులు సహా మాస్టర్ ట్రైనర్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వారి నైపుణ్యం మరియు అంతర్దృష్టులు శిక్షణా సెషన్‌లను సుసంపన్నం చేశాయి, సిబ్బందిని ఆచరణాత్మక పరిజ్ఞానంతో సన్నద్ధం చేశాయి.

# ప్రకృతి వైపరీత్యం ప్రభుత్వ తప్పా...

- బిఆర్ఎస్ నేతలు సోయి లేకుండా మాట్లాడుతున్నారు
- పది ఏండ్లు గా ఒక్క ప్రాజెక్ట్ పైనే దృష్టి
- అదీ కూడా ప్రజలకు అక్కరకు రాని ప్రాజెక్ట్
- బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే కరువు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం, ఏప్రిల్ 1 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రకృతి వైపరీత్యాన్ని ప్రభుత్వ తప్పుగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గు చేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండిపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రబీ సీజన్ ముగింపు దశ కు వచ్చిందని ఈ టైం లో పంట పొలాలు ఎండి పోయాయనడం విడ్డూరంగా ఉందని అన్నారు. పాలేరు జలాశయం అడుగంటడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. పది ఏండ్లు అధికారం లో ఉండి ఒక్క కాళేశ్వరం ప్రోజెక్ట్ కే డబ్బులు వృధా గా ఖర్చు చేశారని దాని వల్ల వచ్చిన కమిషన్ లతో వారి జేబులు నింపుకున్నారే తప్ప అది ప్రజలకు ఉపయోగ పడేలా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయిందని ఈ రెండు నెలల ప్రభుత్వంతోనే రాష్ట్రంలో చెరువులు ఎండి పోయాయని, కరువు వచ్చింది అని అనడం హాస్యాస్పదమన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం పది ఏండ్లు అధికారం లో ఉండి సంపద అంతా జలగల పట్టి పీల్చుకొని ఖాళీ ఖజానాను అప్పగించారని విమర్శించారు. జిల్లాల్లో బిఆర్ఎస్ శఖం ముగిసిందని ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని చెరువుల దగ్గరకు పోయి మీరు కార్చే మొసలి కన్నీరు



ప్రజలు అర్థం చేసుకోగలరని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని ఖచ్చితంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. గతంలో భట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా ఉన్నప్పుడు రాయలసీమ సంగమేశ్వర ఎత్తిపోతల పథకం గురించి కృష్ణ బేసిన్ నుండి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఆంధ్ర తన్నుకుపోతా ఉంటే దీని మీద అందరం పోరాటం చేయాలని చెప్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయి నేడు ప్రోజెక్ట్ లో నీళ్ళు లేవంటూ ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... డిసెంబర్ 10 వరకూ బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉందని అప్పుడు పాలేరు కు నీళ్ళు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసిన తప్పిదాలు బయట పడుతుండటంతో దానిని కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుడ్డ కాల్చి వేస్తున్నారని అన్నారు. గతంలో పంట నష్ట పరిహారం చెల్లించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా అని విమర్శించారు. జిల్లాలో ఉన్న కీలక బి ఆర్ ఎస్ నేతలు మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇప్పటి వరకూ మీరు జిల్లాకు చేసిన ఒక్క మంచి చెప్పాలని డిమాండ్ చేశారు. కరువుకు కారణం అయిన వారు కరువు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్టు ఉందని వ్యాఖ్యానించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షపాత పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం భాదాకరమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల నుండే ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు పరుస్తున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పది ఏండ్లు గా ఒక ముఖ్యమంత్రే రాష్ట్రంలో ఇంజనీర్ గా ఉన్నారు అయినా ప్రాజెక్టులో నీళ్ళు ఎందుకు నింపలేకపోయారో అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ ఉనికి చాటుకోవడానికి బిఆర్ఎస్ అధినేత కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.నిజంగా మీకు ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో అదికారం కట్టబెట్టే వారని అన్నారు. ప్రజలు ఇంకా బిఆర్ఎస్ మాటలు నమ్మే స్థితిలో లేరని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సుఖంగా ఉన్నారని ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రసంగాలు మానుకోవాలని హితవు పలికారు.ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు పి సి సి సభ్యులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పి సి సి సభ్యులు జిల్లా %వాదీజ% సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, పెంద్ర అంజయ్య, గడ్డం వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- పరకాల ఎస్సై రమేష్**

**పరకాల, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని పరకాల ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. సోమవారం వెల్లంపల్లి రోడ్డు జర్నలిస్ట్ కాలనీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపేవారు అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు. తాగి వాహనం నడపడం వల్ల దేశంలో సంవత్సరానికి లక్ష 50 వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మద్యం మత్తులో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదన్నారు. పోలీసులు ఎప్పుడు పౌర సమాజానికి మంచి స్నేహితులని మంచి చేసిన వారికి అండగా ఉంటూ చెడు చేసిన వారికి కచ్చితంగా శిక్ష ఉంటుందని అన్నారు. 18 ఏళ్లు పైబడి డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా

డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న ఎస్ఐ రమేష్



వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఇందులో ఎస్సై రమేష్ తో పాటు కానిస్టేబుల్స్ ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పిఎసిఎస్ సీఈవో ఓదెల లక్ష్మయ్య**



**ఆత్మకూరు, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలని పిఎసిఎస్ సీఈవో ఓదెల లక్ష్మయ్య అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట సొసైటీ పరిధిలోని నీరుకుల్లా గ్రామంలో రైతులతో కలిసి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో లక్ష్మయ్య మాట్లాడుతూ రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది చిరంజీవి, రఘుపతి, మల్లికార్జున్ రైతులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్‌లో అమల్లోకి వచ్చిన కొత్త మార్పులు




**తొర్రూర్, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూన్యూస్):** ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఈపీఎఫ్ లో కొత్త మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉద్యోగులు కంపెనీలు మారితే ఆటోమెటిగ్గా ఎకౌంటు ట్రాన్స్ఫర్ అయ్యే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. పాత పన్ను విధానాన్ని సెలెక్ట్ చేసుకుని వారందరికీ ఒకటవ తేదీ నుండి ఆటోమెటిగ్గా కొత్త పన్ను విధానం అమలు కానుంది.నేషనల్ పెన్షన్ సిస్టంకు ఆధార్ బెస్ట్ అదెంటేషన్ అందుబాటులోకి తెచ్చింది.

## దేశానికి మోదీ శ్రీ రామ రక్ష...

**- బీజేపి కార్యాలయం ప్రారంభించిన ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్...**



**మరిపెడ, ఏప్రిల్ 01 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేశానికి మోదీ నాయకత్వం శ్రీరామరక్షా అని మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అన్నారు. సోమవారం డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వారికి బిజెపి శ్రేణులు శాలువాలతో సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. భారతదేశ గుర్తింపును ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మోదీ ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాషాయ జెండా ఎగరా వేస్తామన్నారు. రేపటి మన తెలంగాణ భవితను మార్చబోతుంది ఈ గెలుపెనని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలే దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని అన్నారు. ధర్మబద్ధమైనది మోదీ పాలన అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. పార్లమెంట్ ప్రభారి వెంకట్ నారాయణ రెడ్డి, నియోజకవర్గం, మండలాల అధ్యక్షులు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు

**తొర్రూర్, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మాంగల్య గార్డెన్ నిర్వహిస్తున్న వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పాలకుర్తి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వివిధ ప్రాంతాల నుండి బిజెపి కార్యకర్తలు సమావేశానికి తరలి వెళ్లారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌తోపాటు బిజెపి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## వడదెబ్బ నుండి రక్షించుకుందాం పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ములుగు జిల్లా, ఏప్రిల్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే శీర్షిక పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వృద్ధులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పని ప్రదేశాలలో ఉండే కార్మికులు ప్రతి 20 నిమిషాలకు లేదా తరచూ త్రాగునీరు సేవించాలని కార్మికులు నేరుగా సూర్యరష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు మహిళలు వృద్ధులు అవసరం మేరకే బయటికి రావాలని వీలైనంతవరకు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే 108 కి కాల్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి అలేం అప్పయ్య జిల్లా పంచాయతీ అధికారి స్వరూప ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా గెలవగానే ఓరుగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

**- వరంగల్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడీది**





**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, గెలిచిన వెంటనే ఓరుగల్లు నువ్వు అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విజయానికి 'తయారీ" సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ..2014 నాటికి తెలంగాణలో 2511 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉంటే మోడీ వచ్చిన తర్వాత 9 ఏళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇంకా 2269 కిలోమీటర్ల జాతీయ రహదారులు వివిధ దశల్లో ఉన్నాయి. కరీంనగర్ నుండి వరంగల్ కు, వరంగల్ నుండి యాదాద్రి కి ఫోర్ లైన్ జాతీయ రహదారి విస్తరణ, స్మార్ట్ సిటీస్ మిషన్ ద్వారా వరంగల్ పట్టణంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం 250 కోట్లు మంజూరు చేసిన మోడీ ప్రభుత్వం. హెరిటేజ్ సిటీ కింద వరంగల్ కు 32 కోట్లు విడుదల. అమృత్ పథకం కింద వరంగల్ 273. 58 కోట్లు మంజూరు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా వరంగల్ కు 7096 ఇల్లు మంజూరు. కాజిపేట్ టు విజయవాడ మూడో లైన్, ఆదర్శ రైల్వే స్టేషన్లో కింద వరంగల్ కాజీపేట జంక్షన్ అభివృద్ధి. 521 కోట్లతో కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు, తద్వారా ఎంతోమందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పాలనలో కిరోసిన్తో దీపాలు పెట్టుకునే దుస్థితి నుండి, ప్రధానమంత్రి సౌభాగ్య యోజన పథకం ద్వారా తెలంగాణలో ఐదు లక్షల 15 వేలకు పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానిదని, ఇంటి ఆడబిడ్డల పరిస్థితి అర్థం చేసుకొని ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారిది. వరంగల్ కెఎంసిలో నిర్మించినటువంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, కాకతీయుల వారసత్వ సంపదకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. రేపు మనం గెలవబోయే ఈ స్థానం ప్రజల గెలుపుగా బీజేపీ పార్టీ కార్యకర్తల విజయంగా చరిత్రలో నిలుస్తుందనీ అన్నారు.బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంటులో కాషాయ జెండా ఎగరడం ఖాయం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పై అసత్య అబద్ధపు ప్రచారం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని, వరంగల్ బిజెపికి కంచుకోటని, 1984లో బిజెపి పార్టీ పుట్టిన మొట్టమొదటి ఎన్నికల్లోనే వరంగల్ ఎంపీ స్థానాన్ని గెలిచినా చరిత్ర బీజేపీ ది.1984 ఫలితాలే మళ్లీ 2024లో రిపీట్ అవుతాయన్నారు. బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ మంచి వ్యక్తిని, మొన్నటి అసెంబ్లీలో అంతటి త్రిముక పోరులో కూడా వరంగల్ పార్లమెంటులోని అసెంబ్లీ స్థానాల్లో బిజెపికి మంచి ఓట్లు ప్రజలు వేశారు. కచ్చితంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ స్థానం గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు మోడీ నాయకత్వంలో 400 సీట్లు కచ్చితంగా సాధిస్తాం. అయోధ్య రామ మందిరాన్ని దేశ ప్రజలకు మోడీ గిఫ్ట్ గా ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వరంగల్ ఎంపీ స్థానాన్ని మేము వరంగల్ ప్రజల తరఫున గిఫ్ట్ గా ఇస్తాం. స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేటలో పోటీ చేసిన చరిత్ర ఆరూరి రమేష్ కు ఉన్నది. వరంగల్ పశ్చిమ వరంగల్ తూర్పు పరకాలలో బిజెపి మెజారిటీ ఓట్లను మొన్నటి అసెంబ్లీలో సంపాదించింది. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రణాళిక, ప్రచారం విషయంలో బిజెపి శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి. దేశ భవిష్యత్తు కోసం మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని, విద్యావంతులు, ఉద్యోగస్తులు, యువత, మహిళలు బిజెపి వైపు చూస్తున్నారు. వరంగల్ పార్లమెంటులో గత 10 ఏళ్లల్లో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసింది. హృదయ్, స్మార్ట్ సిటీ, అమృత్ పథకాలు, జాతీయ రహదారులు, పట్టణ అభివృద్ధి, గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు పల్లె ప్రకృతి వనాలు, ఇలా అనేకం నేరుగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు కేటాయించింది. ఈ సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, దొంతి దేవేందర్ రెడ్డి, పార్లమెంట్ కన్వినర్ టి.కుమారస్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బైరి లక్ష్మి, రావుల కోమల, చాడ స్వాతి, గుజ్జుల వసంత, దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, ఇంఛార్జిలు,తదితరులు పాల్గొన్నారు.

## నేను విలేఖరిని.. నన్ను ఎవరూ ఎం చేయలేరు..!


**- భూవివాదంలో కుటుంబ సభ్యులపై గొడ్డలితో దాడి..**

**- తీవ్ర గాయాలు..ఒకరి పరిస్థితి విషమం...!**

**- పలువురిపై హత్యా యత్నం కేసు నమోదు..?**



**మహబూబాబాద్ జిల్లా క్రైం, ఏప్రిల్ 01 (పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో భూవివాదం ఘర్షణ హత్యా యత్నానికి దారి తీసింది... నేను విలేఖరిని..నన్ను ఎవరూ మరీ పోలీసులు ఎం చేయలేరు.... గతంలో మీరు నా మీద పిర్యాదు చేస్తే సీరోలు పోలీసులు ఎం చేసినారురా అని భూవివాదం లో కాంపల్లి గ్రామానికి చెందిన రేపాల క్రిష్ణా అయన భార్య బిక్షమమ్మ కుమారుడు అశోక్ పై అదే గ్రామానికి చెందిన రేపాల వెంకటనారాయణ అతని దగ్గర బంధువులతో కలిసి మూకుమ్మడిగా పథకం ప్రకారం గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని కుమారుడు రేపాల అశోక్ మీడియా కు తెలిపారు... అతను తెలిపిన వివరాల ప్రకారం కాంపల్లి గ్రామం శివారు హైవే పక్కన రేపాల క్రిష్ణా కు వ్యవసాయ భూమి కలదు.. అందులో వరి పంట వేశారు...ఆ భూమి పై కన్నేసిన రేపాల వెంకటనారాయణ గత ఏడాది కాలంగా పలు రకాల ఇబ్బందులు సృష్టిస్తున్నారని..ఈ క్రమంలో పలు మార్లు సీరోలు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ అతను విలేఖరి అని పోలీసులు పట్టించుకోలేదని బాధితుడు అశోక్ అవేదన వ్యక్తం చేశారు...ఈ క్రమంలో ఆదివారం వెంకటనారాయణ ఇంట్లో శుభకార్యం చేసి మరుసటి రోజు అయన అన్న దమ్ములతో కలిసి మద్యం మత్తులో మా వ్యవసాయ భూమి ముందు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తుండటంతో మా భూమి ముందు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ఏమిటని నేను మా అమ్మ వెళ్లి వారిని ప్రశ్నించడంతో మమ్ములను ప్రశ్నిస్తవా అని గొడ్డలితో మాపై దాడికి పాల్పడుతుండగా దూరంగా ఉన్న మా తండ్రి రేపాల క్రిష్ణా అడ్డుగా రావడంతో అతనిపై రేపాల వెంకటనారాయణ.వెంకన్న. ఉపేందర్.పెద్ద సత్యం, వారి భార్యలు మరి కోంత మంది ఒక్క సారిగా గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో రోడ్డుపై తీవ్రంగా గాయపడి ఉండటం తో సంఘటన స్థలానికి సీరోలు పోలీసులు చేరుకుని మహబూబాబాద్ హాస్పిటల్ కు అంబులెన్స్‌లో తరలించారని. వెంట నారాయణ కుటుంబ సభ్యులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బాధితుడు అశోక్ పోలీసులను కోరుతున్నారు..ఈ కేసులో పలువురిపై సీరోలు పోలీసులు హత్యా ప్రయత్నం కేసు నమోదు చేసినట్లు సమాచారం.



## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- ఆకులవారి గణపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్**



**ములుగు జిల్లా, ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ఏటూరునాగారం మండల కేంద్ర లోని ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3,వెంకటాపూర్ 3,గోవిందరావుపేట 3,తాడ్వాయి 3,ఏటూరు నాగారం 3,మంగపేట 2,వెంకటాపురం 2,కన్నాయిగూడెం 1,వాజేడు 1,మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఏప్రిల్ రెండవ వారం లో 73 మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు ఇతర రాష్ట్రంలో పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి డిఏవో విజయ్ చంద్ర డిసిఓ సర్దార్ సింగ్ గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**- తాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం - నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు - పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి**

**- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి**



**ములుగు జిల్లా, ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లతో సి ఎస్ శాంతి కుమారు వీడియో కాన్ఫరెన్స్ రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్లు పి. శ్రీజ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి.ఎస్.కలెక్టర్లకు సూచించారు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు రానున్న రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిజర్వాయర్లలో త్రాగునీటికి అవసరమైన మేర సమృద్ధిగా నీరు అందుబాటులో ఉందని త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని సీఎస్ పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులను సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యం తో నడిచేలా చూడాలని సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటు ందని సిఎస్ పేర్కొన్నారు జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం అదనపు టాయిలెట్ల నిర్మాణం తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయా లని అన్నారు. తాగునీటి సరఫరా అంశాన్ని పంచాయతీ కార్య దర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఎస్ ఈ మల్లేశం జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య డిఏవో విజయ్ చంద్ర లీగల్ మెట్రాలజి అధికారిని శ్రీలత మార్కెటింగ్ కమిటి సెక్రటరీ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌కు గిరిజన మంత్రి పదవి కేటాయించాలి

**- మరిపెడ కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్**



**మరిపెడ, ఏప్రిల్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో లంబాడ గిరిజన సమాజంలో 12% లంబాడా సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన లంబాడి సామాజిక వర్గానికి, ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజాపాలనలో, రేవంత్ రెడ్డి నాయకత్వంలో లంబాడ సామాజిక వర్గానికి ఒక గిరిజన మంత్రిగా ప్రకటించాలి. అది కూడా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ కే కేటాయించాలి. ఎందుకంటే మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఎన్నో కష్టాలు అనుభవించి ప్రజలకు అండదండగా ఉండి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమే దేహంగా భావించిన డాక్టర్ రాంచందర్ నాయక్ అత్యధిక మెజారిటీతో ప్రజల యొక్క ఆశీస్సులతో సుమారు 53131 మెజారిటీతో గెలవడం జరిగింది. అదేవిధంగా ప్రజా పాలనలోని 6 గ్యారంటీల నుండి 4 గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేయడం జరిగింది.దానికి తెలంగాణ గిరిజన ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నాము. డాక్టర్ రామచంద్రనాయక్ లాంటి నాయకుని గిరిజన మంత్రి పదవిగా కేటాయిస్తే ఎన్నో సేవలు చూస్తూ జాతి కోసం సమాజం కోసం ఎన్నో అభివృద్ధి పనులు తీసుకువచ్చి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తారని భావిస్తున్నాము.కాబట్టి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి వర్గానికి గిరిజన జాతి తరపున డాక్టర్ రాంచందర్ నాయక్‌కి గిరిజన మంత్రి పదవి కేటాయించాలని కోరుచున్నాము.

## వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కడియం డాక్టర్ కావ్య



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కడియం డాక్టర్ కావ్య పేరును అధిష్ఠానం ప్రకటించింది. కొద్ది రోజుల క్రితం కేసీఆర్ కావ్యను వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే కావ్య అనూహ్యంగా బి ఆర్ ఎస్ టికెట్ వద్దనుకుని, ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా తండ్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ఇటీవల హస్తం పార్టీలో చేరగా.. తాజాగా వరంగల్ ఎంపీ టికెట్ కావ్యకు దక్కింది.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**పరకాల,ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొలుగురి రాజేశ్వర్ రావు, నామాల రాజన్న అధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ లోని తన నివాసం లో పరకాల పట్టణానికి చెందిన 3,8, వార్డు నాయకులు, కార్యకర్తలు, నామాల రాజన్న, ఎండీ సర్వర్, ఎండీ రహీమ్, కొల్లూర్ వెంకట్రావు, ఆకుల శ్రీనివాస్, భద్రయ్య, శ్రీనివాసరెడ్డి, 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేసేందుకు పక్కా ప్రణాళిక

**- ట్యాపింగ్‌లో చట్టప్రకారమే కఠిన చర్యలు**

**- మంత్రి శ్రీదర్ బాబు వెల్లడి**

**పెద్దపల్లి,ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో చట్టప్రకారం శిక్షపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాలు అధిక శాతంలో పడకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. బీఅర్ఎస్, బీజేపీ ప్రభుత్వం మాటల వరకే పరిమి తం తప్పా ఆచరణలో పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తుందన్నా రు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం. ఆ తర్వాతే ఎన్నికలకు పోతామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీ సీట్లు గెలవడం కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# కారు చీకట్లు కమ్ముతున్న ప్రధాన రహదారులు

**- మున్సిపాలిటీలనిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రత్యక్ష సాక్ష్యం**

**- పదవులు కాపాడుకునేందుకే ప్రయత్నాలు**

**- ప్రజల గోడును పట్టించుకునేది ఎప్పుడని ఆరోపిస్తున్నారు?**

**తొర్రూర్, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారులకు ప్రజలంటే ఇంత చిన్నచూపు ఎందుకని పట్టణ వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు కూడా అధికారుల పనితీరుపై మండి పడుతున్నారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకు పోతున్న దృశ్యాలను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నప్పటికీ ప్రతినిత్యం ప్రయాణించే రహదారులు మాత్రం రాత్రి వేళలో చిమ్మ చీకట్లు కమ్మి ఎదురుగా నిలబడి ఉన్న వాహనాలు



కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని వాహనదారులు మండిపడుతున్నారు. ప్రధాన పట్టణాలలో డివైడర్లను ఏర్పాటు చేసినప్పటికీ కంటికి కనువిందు చేసి అటువంటి పూల మొక్కలను పెంచుతారు కానీ ఇలాంటి పనికిరాని చెట్లను పెంచి ప్రజల ప్రాణాలు తీస్తారని అంటున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని ఏర్పాటుచేసిన డివైడర్ మధ్యలో ఉన్న భారీ వృక్షాలు ఏపుగా పెరిగిపోయి వీధి దీపాల వెలుతురు రోడ్డుపై కనిపించకుండా పోయిందని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని డివైడర్ లో ఉన్న వీధి దీపాల వెలుతున్న రోడ్డుపై కనిపించే విధంగా భారీ వృక్షాల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.

## మరణించిన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆర్థిక సాయం



**చిట్యాల, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తిరుమలాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొపాగాని సురేందర్ బొనగని వరలక్ష్మిచిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తండ్రి అల్లకొండ సారయ్యగాంధీనగర్ గ్రామంలోని బొట్ల రాజు పలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి గారు. చిట్యాల మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. సెల్ మండల అధ్యక్షులు భూక్యా నందరాజు నాయక్. సేల్ మండల అధ్యక్షులు బోట్ల రవి. గుండేపురెడ్డి రవీందర్ రెడ్డి. సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. బుర్ర లక్ష్మణ్ గౌడ్. గంగాధర్ రవి. చిలుకల రాయకోమురు. కొక్కుల సదానందం. కొక్కుల రమేష్. జిల్లా నాయకులూ ఏకు రవీందర్. దొడ్డి కిష్టయ్య. సోషల్ మీడియా గుంటుక కిషోర్ పటేల్. నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో కరాటే బెల్ట్ ప్రధానోత్సవం






**రామడుగు, ఏప్రిల్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వివిధ రకాల బెల్ట్ సాధించా అల్ఫోర్స్‌లో కరాటే బెల్ట్ ప్రధానోత్సవంఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ కే వసంత్ కుమార్ హాజరై వారి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు కరాటే బెల్టులను సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు బ్రేకింగ్ నాన్ చాక్ స్పారింగ్ కటాస్ పలు అంశాలను చక్కగా ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అమ్మాయి తప్పనిసరిగా కరాటే శిక్షణ పొంది ఉండాలని ఈ రోజుల్లో చదువు ఎంత ముఖ్యం తమను తాము రక్షించుకోవడానికి యుద్ధ విద్య అంతే అవసరమని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్ మనిషిని

**- ఇక్కడే పుట్టాను..ఇక్కడే పెరిగాను**

**- నటుడు బాబూమోహన్ వెల్లడి**

**వరంగల్,ఏప్రిల్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** తాను పుట్టింది వరంగల్‌లోనేనని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబు మోహన్ వెల్లడించారు. ఈ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ నగరానికి ఎప్పుడు వచ్చినా తన అడ్డా మాత్రం కరుణపురంలోనే అని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాశాంతి పార్టీ నుంచే తాను ఎంపీగా పోటీ చేస్తానని బాబూ మోహన్ స్పష్టం చేశారు. తాను వేరే పార్టీ నుంచి పోటీ చేస్తానని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. చీప్ రాజకీయాలు చేయవద్దంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని... అందరూ శెభాష్ అనేలా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌లాగా తమ పార్టీ అధినేత కేఏ పాల్ అబద్దాలు చెప్పరనన్నారు. టికెట్ ఇస్తామని చెప్పి బీజేపీ నేతలు మోసం చేశారని.. ఆ పార్టీ నేతల వ్యవహారశైలిపై మండిపడ్డారు. తాను గెలిచిన తర్వాత పేదలందరికీ పింఛన్లు ఇప్పిస్తానని.. అలాగే ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తానని బాబూ మోహన్ ప్రకటించారు.



## ఏకశిల మీడియా యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ




**గీసుగొండ, ఏప్రిల్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండలంలో ఊకల్(హ) గ్రామంలో సొసైటీ రిజిష్టర్ కార్యాలయంలో ఏకశిల మీడియా సొసైటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటీ డైరెక్టర్ కొలువుల రాజమల్లు హాజరయ్యారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో ఏకశిల మీడియా యుట్యూబ్ ఛానల్ లోగోను సొసైటీ కార్యవర్గంతో కలిసి ఆవిష్కరించి, పలు తీర్మానాలు ఆమోదించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు సొసైటీ ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయల విలువైన ప్రమాద భీమాను అందిస్తున్నట్టు అందుకు గాను నేటి నుండి జర్నలిస్ట్ ల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు సొసైటీ అధ్యక్షులు అడికే సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎండీ సాధిక్ పాషా,వర్కింగ్ ప్రెసిడెంట్ తాల్లపెల్లి తిరుపతి,ఉపాధ్యక్షులు ఆడాకుల రాజిరెడ్డి, కోశాధికారి అడప నరసింగ రావు,కార్యవర్గ సభ్యులు జన్ను ప్రసాద్ రావు, ఆరుట్ల భాస్కర చార్యులు,తోకల రవి,పెద్దబోయిన బిక్షపతి పాల్గొన్నారు. ధరఖాస్తుల సంభందించిన వివరాల కొరకు 7396690970కి సంప్రదించగలరు.

## వీణవంక ఎస్ఐ తిరుపతినీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన నంది అవార్డ్ గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)



**వీణవంక, ఏప్రిల్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**నూతనంగా వచ్చిన వీణవంక ఎస్సై తిరుపతినీ సోమవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఎస్సై తిరుపతి ప్రభుత్వ గురుకులంలో చదువుకొని గతంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా సెలెక్ట్ కావడం గర్వకారణమని అన్నారు. ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్‌గా శాంతి భద్రతలు సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు విశేష సేవలకు అందించి, రామగుడు బదిలీపై వెళ్లి , గత కొన్ని రోజుల క్రితం వీణవంక పోలీస్ స్టేషన్లో ఎస్సై బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

# కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్

**- విచారణ నాలుగో తేదీకి వాయిదా**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిళ్ళై స్టేట్మెం ట్‌లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్‌లు ఒకరకంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్దంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితు రాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. కవితకు వ్యతిరేకంగా బుచ్చిబాబు స్టేట్మెంట్ ఫస్ట్ లో ఉన్నా.. ఇతర వాగ్మూలాలు భిన్నంగా ఉన్నాయన్నారు సింఘ్వీ.